ప్రజాశక్తి

శనివారం 30 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఏసీబీ వలలో సర్వేయర్

- రైతు వద్ద రూ.30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- కనిగిరిలో ఘటన

ఏసీబీకి చిక్కిన సర్వేయర్ రంగస్వామి

ప్రజాశక్తి - కనిగిరి

భూమిని సబ్ డివిజన్ చేసేందుకు ఓ రైతు వద్ద నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటూ మండల సర్వేయర్ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. ఈ ఘటన కనిగిరిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం... కనిగిరి మండలం వంగపాడుకు చెందిన కాకర్ల శ్రీనివాసులు. అతని ఇద్దరి సోదరులకు తమ తండ్రి నుంచి ఎ.2.42 సెంట్ల భూమి సంక్రమించింది. ఆ భూమికి సబ్ డివిజన్ కోసం ఈనెల 11న మండల పరిధిలోని గురువాజిపేట సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం మండల సర్వేయర్ అల్లం రంగస్వామి కలిశారు. సదరు భూమిని సబ్ డివిజన్ చేసేందుకు రూ.60 వేలు ఇవ్వాలని సర్వేయర్ డిమాండ్ చేశాడు. అందుకు గానూ ముందుగా రూ.30 వేలు, సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు మరో రూ.20 వేలు ఇచ్చేటట్లుగా ఒప్పందం చేసుకున్నారు. అయితే సర్వేయర్‌కు లంచం ఇవ్వడం ఇష్టంలేని కాకర్ల శ్రీనివాసులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. వారి ఆదేశాల మేరకు కనిగిరి తహశీల్దారులో సర్వేయర్ అల్లం రంగస్వామిని శుక్రవారం కలిసి ముందుగా అనుకున్న ప్రకారం రూ.30 వేల నగదు అందజేశారు. అప్పటికే అక్కడ కాపుకాచి ఉన్న ఏసీబీ అధికారులు సర్వేయర్‌ను పట్టుకున్నారు. లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో సర్వేయర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సర్వేయర్‌పై కేసు నమోదు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టులో శనివారం హాజరుపరచనున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

వామ్మో జ్వరాలు..

- రోజురోజుకూ పెరుగుతున్న పీడితులు
- కిక్కిరిస్తున్న ఆసుపత్రులు
- గ్రామాల్లో పేరుకుపోయిన పారిశుధ్యం
- విజృంభిస్తున్న దోమలు
- పట్టించుకోని అధికారులు

ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జ్వరపీడితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. రోజుల తరబడి జ్వరం తగ్గక పోవడంతో మంచాలకే పరిమిత మవుతున్నారు. జర్వాలంటేనే ప్రజలు వణికి పోతున్నారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి భారీగా ఖర్చు చేస్తున్నారు. డెంగీ లక్షణాలతో కొందరు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో వైద్యం అందక యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు, ప్రయివేట్ వైద్యశాలలకు క్యూ కడుతున్నారు. కొందరు గుంటూరు, ఒంగోలు, విజయవాడ, నరసరావుపేట తదితర ప్రాంతాలకు వెళ్తున్నారు.

వారం రోజులుగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో డెంగీ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు ప్రబలాయి. జ్వరాలతో ప్రతిరోజూ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు 130 నుంచి 150 మంది రోగులు వస్తున్నారు. వారిలో కొందరిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకొని చికిత్స అందిస్తున్నారు. వారం రోజుల్లో డెంగీ కేసులు 20, టైఫాయిడ్ కేసులు 90 నమోదైనట్లు ప్రభుత్వ వైద్యులు తెలిపారు. డెంగీ లక్షణాలు కనిపిస్తే కొందరు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ వెళుతున్నారు. యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల, పుల్లలచెరువు మండలంలోని శతకోడు గ్రామాల్లో జ్వర పీడితులు అధికంగా ఉన్నారు. వైరల్ జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి. ముందుగా ఒళ్ళు నొప్పులు వచ్చి ఆ తర్వాత జ్వరాలతో ఇంటిళ్లపాదీ ఇబ్బంది పడుతున్నారు. జ్వరం తగ్గినా నీరసం మాత్రం తగ్గడం లేదు.

అధ్వానంగా పారిశుధ్యం

గ్రామాల్లో దోమల బెడద అధికంగా ఉంది. దీంతో చీకటి పడితే చాలు జనం అల్లాడి పోతున్నారు. నివారణ చర్యలు అరకొరగానే ఉన్నాయి. పూర్తిస్థాయిలో ఫాగింగ్ చేయట్లేదు. నెలలు తరబడి డ్రెయిన్లు, కాలువలు శుభ్రం చేయడం లేదు. ఫలితంగా దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఫలితంగా ప్రజలు డెంగీ, మలేరియా జర్వాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ

▸ 2లో

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎపి శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు
- లబ్ధిదారుల ఖాతాల్లో వాహన మిత్ర నగదు జమ

వాహన మిత్ర నగదు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కులం, మతం, తారతమ్యాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అర్హులదరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు ఎపి శాసనమండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకంలో భాగంగా ఆటో, ట్యాక్సీ, మాక్సీ క్యాబ్, ఎండియు వాహన యజమానులు, డ్రైవర్లకు నగదు పంపిణీని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో బటన్ నొక్కి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎమ్మెల్సీ పోతుల సునీతతో కలిసి ఉమారెడ్డి వెంకటేశ్వర్లు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమ న్యాయం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందుతుందన్నారు. పాదయాత్రలో గుర్తించిన సమస్యలే ఎన్నికల మానిఫ్యాస్టోగా మారిందన్నారు. ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేశారన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలనన్ని ముఖ్యమంత్రి పక్కాగా అమలు చేస్తున్నారని కితాబిచ్చారు. దేశంలో ఎన్నాడూ లేని విధంగా, ఎవరూ చేయలేనంత గొప్ప ఆర్థిక సహాయాన్ని పేదలకు అందిస్తున్నారని వివరించారు. పేదల కోసం 27 సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ప్రతి పేదవారు సంతోషంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లను సైతం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వారి జీవన ప్రమాణాలు ఇప్పుడిప్పుడే మెరుగు పడుతున్నాయని తెలిపారు. దేశ చరిత్రలోనే ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు గతంలో అమలు కాలేదన్నారు. రాష్ట్రం అభివద్ధి జరగాలంటే అందరూ కలసి కట్టుగా ముందుకు సాగాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా గత ఐదుళ్లుగా ఆటో, ట్యాక్సీ, మాక్సీ క్యాబ్, ఎండియు వాహన యజమానులు, డ్రైవర్లకు ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో 6,772 మంది లబ్ధిదారులకు రూ.6.77 కోట్ల నిధులను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఒ ఎ.చంద్ర శేఖర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మనువాద భావజాలాన్ని ప్రతిఘటిద్దాం

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మహిళల మనుగడకు ఆలంటకమైన మనువాద భావజాలాన్ని ప్రతిఘటించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. మోడీ హటావో, నారీ బచావో,దేశ్ బచావో నినాదాలతో అక్టోబర్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మహిళా సంఘం నేతలో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక మహిళలపై ఆకృత్యాలు అధిక మయ్యాయ న్నారు. దోషులను కఠినంగా శిక్షించాల్సింది పోయి జైళ్ల నుంచి విడుదల చేయించి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్కన్ బానోపై అత్యాచారానికి పాల్పడి, ఆ ఘోరాన్ని అడ్డగించిన ఆమె కుటుంబసభ్యులను 14 మందిని అమానుషంగా హత్యచేసిన కిరాత కులకు గుజరాత్ హైకోర్టు క్షమాభిక్షపెట్టి విడుదల చేయడం ఆందోళన కరమైతే , వారికి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసిన బిజెపి చర్యలు వికృతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో దళిత బాలికపై అత్యాచారం చేసి అమానుషంగా హత్యచేసిన దోషులకు బిజెపి నేతలు మద్దతిచ్చారని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోని కతువా దేవాలయంలో మైనర్ బాలిక ఆషిఫాపై గుడిలోనే వారం రోజులు అత్యాచారం చేసిన అరాచక ముఠాను పోలీసులు అరెస్టు చేస్తే వారిని విడుదల చేయాలని బిజెపి నేతలు ప్రదర్శన చేస్తుంటే మహిళల పట్ల బిజెపి నేతల బుద్ధి ఏంటో అర్థమవుతోందన్నారు. మహిళా రెజరర్లపై అఘాయిత్యాలకు పాల్పడ్డ బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకునేందుకు సిద్ధం కాని మోడీ మహిళలకు రక్షణ కల్పిస్తాడంటే దేశ ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. మహిళలను పడకింటికి, వంటింటికి పరిమితం చేసే భావజాలం మెదడు నిండా ఎక్కించుకున్న మతోన్మాదులు దేశాన్ని ఏలుతుంటే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. రానున్న

▸ 2లో

వామ్మో జ్వరాలు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు పట్టించుకోవడం లేదు.

నీరసంగా ఉంది..

జెండావత్ దుర్గాబాయి, పాలుట్ల

జ్వరం ఎక్కువగా ఉండటం వల్ల యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వెళ్లా. టైఫాయిడ్ జ్వరంగా వైద్యులు నిర్ధారించారు. రెండు రోజులుగా వైద్యశాలలోనే ఉండి చికిత్స పొందుతున్నా. నీరసంగా ఉంది. చికిత్స అందిస్తున్నారు.

జ్వర పీడితులు పెరుగుతున్నారు

డాక్టర్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, ఏరియా వైద్యశాల

వారం రోజులుగా జ్వరాలతో ఏరియా ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగింది. వారికి సకాలంలో చికిత్స అందిస్తున్నాం. రోజుకు 150 మంది జ్వరపీడితులు వస్తున్నారు. డెంగీ, టైఫాయిడ్ లక్షణాలున్న రోగులు కూడా వస్తున్నారు. వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నాం.

మనువాద భావజాలాన్ని ప్రతిఘటిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటమి ఖాయమని గ్రహించిన మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లుతో నెగ్గుకు రావాలని కుయుక్తులు పన్నుతున్నారని వివరించారు. పదేళ్లుగా అధికారంలో ఉండి మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడు తున్నవారికి మద్దతిస్తూ, నేడు ఎన్నికల కోసం మహిళల సాధికారత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మహిళల ఉద్ధరణ కోసమే మోడీ ప్రభుత్వం ఉంటే 2014లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లోకి తెచ్చేవారని అన్నారు. 2024 ఎన్నికలకు ముందుగా బిల్లు తెచ్చి ఎప్పుడో అమలు చేస్తామనడం వారి చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. రూ.430 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 పెంచి, ఎన్నికలకు ముందుగా రూ.200 తగ్గించడం ఎవరిని మోసం చేయడానికి అని ఆమె ప్రశ్నించారు. మహిళలపై హింస, అఘాయిత్యాలకు కారణమైన మనువాద భావజాలాన్ని ప్రతిఘటించాలని, మద్యం, మత్తుమందు, గంజాయిలను అరికట్టాలని ఐద్వా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా అక్టోబర్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ, నాయకులు ఎస్.మాలతి, బి.గోవిందమ్మ, ఎస్.ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఈఓఆర్‌డిని సన్మానిస్తున్న ఎంపిడిఒ, సిబ్బంది

ఇఒఆర్‌డి శ్రీదేవి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తూ పదోన్నతిపై ముండ్లమూరు ఈఓఆర్‌డిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి సేవలు మరువలేనివని ఎంపిడిఒ కుసుమకుమారి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీదేవి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి శోభన్‌బాబు, ఎంఈఓ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కారు తాళాలు అందిస్తున్న ఎమ్మెల్యే

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దరిశి

జగనన్న బడుగు వికాస పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన కారును స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రారంభించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద కారును ప్రారంభించి అందుతున్న పథకాల గురించి వివరించారు. అంతకు ముందు జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణపై మండల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, అధికారులు పాల్గొన్నారు.

ఈ క్రాపు నమోదు చేయించుకోండి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్:

పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు విధిగా ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని వ్యవ సాయ శాఖ ఏడిఏ ఈవి రమణ అన్నారు. మండలంలో పొలాల వద్దకు వెళ్లి ఈ క్రాపు నమోదు వివరాలను ఆయన తనిఖీ చేశారు.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No: 285/16

OS No: 397/2004

కమ్మ సుబ్బారాయుడు .... DHR

వర్సెస్

ఎనిగళ్ళ వెంకట సత్యనారాయణ (డైడ్) వగైరాలు .....JDRs

నోటీసు

To
JDR5) ఎన్నిగళ్ళ విమలకుమారి
భర్త లేటు సత్యనారాయణ
డోర్ నెంబర్12-220/4 పాల కేంద్రం దగ్గర,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల ఇపీలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ జారీ కాబడి ఉండలేదు కానా శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా తేదీ 09-10-2023 న ఉదయం 10.30 గం లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకటరావు
అడ్వకేట్ జిల్లా కోర్టు ఎదురు
ఒంగోలు
Cell : 9440510269

మహారాజశ్రీ
గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ నెం: 366/2022

దండెబోయిన గంగాదేవి,
భర్త: పోలు వెంకటరావు,
31 సం॥లు, హిందూ, వ్యవసాయం
నివాసం: చీమలేటిపల్లి గ్రామం
అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా ... వాది

వర్సెస్

దొంతా చిన్న రామయ్య, మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు, 1వ ప్రతివాది
దొంతా చిన్న రామయ్య
తండ్రి: చిన్న పుల్లయ్య, 55 సం॥లు
హిందూ, వ్యవసాయం

3వ ప్రతివాది
దొంతా నాగార్జున
తండ్రి: చిన్న రామయ్య, 34 సం॥లు,
హిందూ, వ్యవసాయం, సిపాయి,
1వ, 3వ ప్రతివాదులు నివాసం: చెర్లో దొనకొండ గ్రామం మరియు పోస్టు, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాను పై కోర్టునందు ప్రతివాదుల పైన వాది పర్మినెంట్ ఇంజక్షన్ కోరుచూ దావా దాఖలు చేసి అనేక పర్యాయములు మీకు అనేకమార్లు సమన్లు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కావాలని బుద్ధి పూర్వకంగా ఉపేక్షించినందున కోర్టువారు పేపరు ద్వారా సమన్లు జారీ చేసినందున మీకు తెలియ జేయడమైనది. కావున పై కోర్టు వారి ఎదుట తేదీ: 03-10-2023 ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 03-10-2023 ఇట్లు
శ్రీ కె.శ్రీనివాస్
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం.
సెల్: **6303654394.**

మహారాజశ్రీ
గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 683/2022

ఇన్

ఓ.ఎస్ నెం: 366/2022

దండెబోయిన గంగాదేవి,
భర్త: పోలు వెంకటరావు,
31 సం॥లు, హిందూ, వ్యవసాయం
నివాసం: చీమలేటిపల్లి గ్రామం
అర్ధవీడు మండలం, ప్రకాశంజిల్లా ....పిటీషనర్/వాది

వర్సెస్

దొంతా చిన్న రామయ్య,
మరియు ఇతరులు .....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు, 1వ రెస్పాండెంట్
దొంతా చిన్న రామయ్య
తండ్రి: చిన్న పుల్లయ్య, 55 సం॥లు
హిందూ, వ్యవసాయం

3వ రెస్పాండెంట్
దొంతా నాగార్జున
తండ్రి: చిన్న రామయ్య, 34 సం॥లు,
హిందూ, వ్యవసాయం, సిపాయి,

4వ, రెస్పాండెంట్
దొంతా శేషయ్య, తండ్రి: లేట్ చిన్న పుల్లయ్య,
60 సం॥లు, హిందూ, వ్యవసాయం,
మాజీ సిపాయి, 5వ, రెస్పాండెంట్
దొంతా పెద్ద రామయ్య,
తండ్రి: లేట్ చిన్న పుల్లయ్య, 65 సం॥లు,
హిందూ, ఉద్యోగి.
పై రెస్పాండెంట్స్ అందరి నివాసం: చెర్లో దొనకొండ గ్రామం మరియు పోస్టు, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాను పై కోర్టునందు రెస్పాండెంట్స్ పైన పిటీషనర్/వాది తాత్కాలిక ఇంజక్షన్ కోరుచూ పిటీషన్ దాఖలు చేసి అనేక పర్యాయములు మీకు అనేకమార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కావాలని బుద్ధి పూర్వకంగా ఉపేక్షించినందున కోర్టువారు పేపరు ద్వారా నోటీసులు జారీ చేసినందున మీకు తెలియ జేయడమైనది. కావున పై కోర్టు వారి ఎదుట తేదీ: 03-10-2023 ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వాయిదా తేదీ: 03-10-2023 ఇట్లు
శ్రీ కె.శ్రీనివాస్
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం.
సెల్: **6303654394.**

సబ్ జైలులో సిసి కెమెరాలు ప్రారంభం

అంచెలంచెలుగా అభివృద్ధి

ప్రజాశక్తి-దర్శి

దర్శి సబ్‌జైలు 2003 వరకు కోర్టు పరిధిలో ఉన్నది. 2003లో జైలు డిపార్టుమెంటులోకి ప్రభుత్వం మార్చింది. మొదట్లో అన్ని సౌకర్యాలు కల్పించకపోయినా అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. 20 మంది ఖైదీల కు ఆరు సెల్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి సెల్‌కు ఒక ఫ్యాను, టీవి, బాత్రూమ్, వసతి కల్పించారు. సెల్‌లో ఆడుకోవ డానికి క్యారమ్స్, పుస్తకాలు అందు బాటులో ఉన్నాయి. ఇటీవల కాలంలో నూతనంగా ఆరో బ్లాకు ఏర్పాటు చేశారు. శుక్రవారం రోజు సిసి కెమెరాలు ప్రారంభించినట్లు జైలు సూపరింటెండెంట్ వెంకటరమణ తెలిపారు. గతం కంటే కూడా లోపల చెట్లుతో కూడా వాతావరణం కల్పించారు. సూపరింటెండెంట్ కాకుండా ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. దర్శి సబ్ జైలు అన్ని వసతులతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు.

BEFORE THE HON'BLE Vth ADDL, PRL, JUDGE FAMILY COURT AT BENGALURU

M.C. NO. 6956/2022

Between :
Sri Sunder Kumar .. Petitioner
AND
Smt. Sravani .. Respondent

NOTICE TO THE RESPONDENT BY WAY OF PAPER PUBLICATION

To,
Smt. Sravani, W/o. Sunder Kumar,
D/o. Srinivas Rao Gandala
Aged about 30 years,
C/o. Raghavendra Rao Police,
1st Floor, Sainagar, Ward No. 38/1,
Oppsit to Virat Nagar,
ONGOLE -523001. Prakasam Dist,
Andhra Pradesh State.

WHEREAS the petitioner in the above petition has filed the above petition for dissolution of the marriage and the petition filed U/S. 13 (1) (i-a) of Hindu Marriage Act.
You are hereby summoned to appear in person before this Hon'ble Vth Addl. Principal Family Judge at Bengaluru.
Take Notice that in default of your appearance on the day of 6-11-2023 the petition will be heard and determined in your absence. Given under my hand and seal of this Hon'ble court on 17th day of August.

BY ORDER OF THE COURT

Sri B.E.Prasanna, Advocate
Office at No. 12/3
2nd Main Road, T.R. Nagar,
Bengaluru - 560028
Mob : 8050615321

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P.No. 588 of 2018 in OA No. 1040 of 2016

Union Bank of India (e-Andhra bank), Gudiwada, Krishna Dist
Versus
Mrs. Mada Siva Parvathi & Another

To
(CD 1) Mrs. Mada Siva Parvathi, W/o. Mada Srinivasa Rao,
D.No. 1-507, NMV Palem, Karlapalem, Guntur District.
(CD 2) Mr. Mada Srinivasa Rao, S/o. Venkata Subba Rao,
D.No. 1-507, NMV Palem, Karlapalem, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/1040/2016** an amount of **Rs. 80,69,123/- (Rupees Eighty Lakhs Sixty Nine Thousand One Hundred Twenty Three only)** along with pendentellite and future **interest @ 11.20% p.a. with Quarterly rests from 08/12/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P.No. 604 of 2018 in OA No. 1041 of 2016

Union Bank of India (e-Andhra bank), Main Branch, Eluru Road, Gudiwada, Krishna Dist
Versus
Mr. Mada Srinivasa Rao & Another

To
(CD 1) Mr. Mada Srinivasa Rao, S/o. Mr. Venkata Subba Rao,
D.No. 1-507, NMV Palem, Karlapalem, Guntur District.
(CD 2) Mr. Pendyala Sreekanth, S/o. Mr. Lakshmoji Rao,
D.No. 59/A-8/12-4/5, Behind Fun Time, Kanyakaparameswari Colony, Patamata, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/1041/2016** an amount of **Rs. 80,70,060/- (Rupees Eighty Lakhs Seventy Thousand sixty rupees only)** along with pendentellite and future **interest @ 11.20% p.a. with Quarterly rests w.e.f. 08/12/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 29-08-2023

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

రోడ్డు ఊడుస్తూ టిడిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఈ రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 17వ రోజుకు చేరుకున్నాయి. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలియజేశారు. మహిళలు చీపురు చేతబట్టి రోడ్డు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ దీక్షలో పాల్గొన్న మహిళలు చీపుర్లు చేతబట్టి రోడ్డు మీదకు వచ్చి నినాదాలు చేస్తూ రోడ్డు ఊడ్చారు. ఏ ఆధారం లేకపోయినా, ఏ తప్పు చేయకపోయినా చంద్రబాబును అరెస్టు చేయడమే కాకుండా లోకేష్‌ను కూడా అరెస్టు చేసేందుకు వైసిపి నాయకులు కుట్ర పన్నుతున్నారన్నారు. కేంద్ర సంస్థలు ధృవీకరించినా, అధికారులు ఇచ్చిన సర్టిఫికెట్లు దాచేసి కళ్ల ముందు కనిపించే ఈ స్కిల్ సెంటర్లు లేవని నమ్మిస్తున్నారు. 14 ఏళ్ళు

రోడ్డు ఊడుస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా అక్రమ అరెస్టు చేసి జైలులో పెట్టి ఇబ్బంది పెడుతూ సైకోలా వ్యవహరిస్తున్న జగన్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని అన్నారు. బాబుతో నేను అంటూ ఏర్పాటు చేసిన బోర్డుపై సంతకాలు చేశారు. ఈ నిరసన దీక్షలో కనిగిరి టౌన్, కనిగిరి మండలం, హెచ్‌ఎం పాడు, వెలిగండ్ల మండలాల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, వెలిగండ్ల టీడీపీ నాయకులు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, కేసరి రమణారెడ్డి, తుమ్మ వెంకటరత్నం, ముక్కు శ్రీనివాసరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, బొల్లా నాగేశ్వరరావు, సింగయ్య, రేగల హరి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మయ్య, వెంకటరెడ్డి, ఓబులురెడ్డి, గోగడ రత్తయ్య, షేక్ షరీఫ్, చెన్నయ్య, పీసీ పల్లి మండల నాయకులు దేవరపు కొండపునాయుడు, బ్రహ్మయ్య, రమణయ్య, వేమూరి శ్రీను, కొండారెడ్డి, వెంకటరావు, మధు, దేవరపు వెంకటరావు, బ్రహ్మయ్య, నారాయణ, కృష్ణారెడ్డి, హెచ్‌ఎంపాడు మండల నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, రామలింగారెడ్డి, కోటపాటి శేషయ్య, కోలా భాస్కర్, ఆచారి అచ్చయ్య, బాలసాని కోటయ్య, గోరా రంగయ్య, ప్రభుదాస్, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏబేలు, కన్నమనేని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్స్‌పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-సిఎస్ పురం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐఎఫ్‌బి, బైజూస్ ట్యాబ్స్‌పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ జె ప్రసాదరావు మాట్లాడుతూ ఐఎఫ్‌పి ప్యానెల్‌ల ఉపయోగించుకోవడం వల్ల సమర్థవంతంగా పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించవచ్చునన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌పిలు జి రామకృష్ణ, బి రవీంద్ర, రిసోర్స్ పర్సన్స్‌గా ఐఎఫ్‌పి ప్యానెల్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనింగ్‌లో మాట్లాడుతున్న రామకృష్ణ

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయులకు గుర్తింపు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్: మెరుగైన విద్యా బోధన చేయడం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడమే ఉపాధ్యాయులకు తగిన గుర్తింపునిస్తుందని ఎంఈఓ జె ప్రసాదరావు అన్నారు. మండలంలోని కెవి నర్సయ్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సజ్జల వెంకటేశ్వర్లు, వి వెంకట్రావు, జి పోతురాజు, జి పుల్లయ్యలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 102 మంది ఎంపిక

ప్రజాశక్తి-భట్టిప్రోలు (వేమూరు)

వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో సుమారు 500మంది పైగా నిరుద్యోగులు హాజరయ్యారు. వీరిలో 122మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందేందుకు ఎంపికైనట్లు జాబ్ మేళా జిల్లా ఉపాధి కల్పనాధికారి విష్ణుమూర్తి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 18 రకాల ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. పది కంపెనీలలో నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ను మరింత ఆధునికరించి విద్యార్థులకు నైపుణ్యతపై శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన, సీడ్ ఆఫ్ కంపెనీల సంయుక్తంగా నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 10వ తరగతి నుండి పీజీ వరకు చదివిన విద్యార్థులు పాల్గొనటం విశేషమని అన్నారు.

వైద్యం కోసం పేదలెవరూ అప్పులపాలు కాకూడదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా: వైద్యం కోసం పేదలెవరూ అప్పుల బారిన పడకుండా ఉచితంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రారంభించారు. అన్ని జిల్లాలలో శనివారం నుంచి లాంఛనంగా కార్యక్రమాలను ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఇంటి వద్దకే వైద్యం అందించే బృహత్తరమైన కార్యక్రమం రాష్ట్రంలో నూతన అధ్యాయంగా రూపుదిద్దుకోనుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. వైద్యం కోసం ఒక రూపాయి కూడా పేదవాడికి ఖర్చు కారాదని ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంట జల్లెడపట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

గురజాడ, జాషువా ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రముఖ కవులు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా ఆశయాలను కొనసాగించాలని, వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం కొండారెడ్డి అన్నారు. శుక్రవారం జెవివి దేశభక్తి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చిన్నారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. మూఢనమ్మకాలను విడనాడాలని కోరారు. మహాకవులు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా రచించిన పద్యాలు, కావ్యాలను ప్రతి విద్యార్థి చదవాలని సూచించారు. యుటిఎఫ్ జిల్లా సహాయ ఉపాధ్యక్షులు అబ్దుల్‌హై మాట్లాడుతూ సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం, రుగ్మతలపై ఎన్నో రచనలు చేశారని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానంతో విద్యార్థులు ముందుకు పోవాలని సూచించారు. జెవివి మండల ప్రధాన కార్యదర్శి బజుల్‌బాబు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకొని మూఢనమ్మకాలను విడనాడాలన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో

గురజాడ, జాషువా చిత్రపటాలకు పూలమాల వేస్తున్న జెవివి రాష్ట్ర నాయకులు కొండారెడ్డి

కూడిన శాస్త్రీయ విద్యను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కృపారావు, జెవివి మండల అధ్యక్షులు పివి కొండయ్య, ఉపాధ్యాయులు రతన్‌బాబు, రామారావు, సుజాత, సత్యవతిదేవి, కోశాధికారి ఆంజనేయచౌదరి, ఉపాధ్యక్షులు పి బాలనర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ కవులు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. పాటలు, క్విజ్ వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, రాష్ట్ర నాయకులు మాలకొండారెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సభ్యులు విద్యార్థులకు అందజేశారు.

రైల్వే కేబుల్ చోరీ కేసుపై విచారణ

ప్రజాశక్తి-దొనకొండ: రైల్వే డబ్లింగ్ లైను పనుల్లో భాగంగా చేపట్టే సిగ్నలింగ్ పనులకు చెందిన కేబుల్ చోరీ కేసుపై రైల్వే శాఖ ఐజీ అరోమాసింగ్‌ఠాగూర్ శుక్రవారం దొనకొండలో విచారణ చేపట్టారు. దాదాపు రూ.83 లక్షల విలువైన కేబుల్ చోరీ ఎన్ని రోజుల నుంచి, ఏ విధంగా జరిగింది. దాన్ని ఎలా తీసుకెళ్లి భద్రపరిచారు. రికవరీ ఏ విధంగా జరిగింది. అనే అంశాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కేసులో పురోగతి ఏ విధంగా ఉంది. ఇంకా ఏ విధంగా ముందుకు సాగాలో తదితర విషయాలను కేసును విచారిస్తున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేబుల్ చోరీ కేసులో ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా కేసులో ముందుకు సాగాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. కేబుల్ చోరీ చేసి భద్రపరచిన దర్శిలోని ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ విచారించినట్లు తెలిపారు. రికవరీ చేసి దొనకొండలో భద్రపరచిన సొత్తును తనిఖీ చేసినట్లు తెలిపారు. రైల్వే రక్షకదళం సిబ్బంది చేపట్టే విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రధానంగా ప్రయాణికులకు కల్పించాల్సిన భద్రతల గూర్చి సిబ్బందికి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట గుంటూరు డివిజన్ డీఎస్సీ సత్యహరప్రసాద్, సీఐలు తిరుపతిరావు, నాగార్జునరావు, వీఎస్ సింగ్, ఎఎస్ఐలు క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, సుభాని, సిబ్బంది పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌తో సిఐ సుంకర శ్రీనివాసులు

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని అపరాధ రుసుము విధించినట్లు బాపట్ల సిఐ సుంకర శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. అనంతరం రూ.పది వేలు అపరాధ రుసుం విధించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేసి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అక్రమంగా మద్యం కలిగి ఉంటే చర్యలు తప్పవని బాపట్ల సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బాపట్ల మండలం నరసాయ పాలెం గ్రామంలో అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం పరచుకున్నామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

దళిత కాలనీకి రోడ్డు వేయాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని పెదర్లపాడు దళిత కాలనీ 1991లో ఏర్పడింది. 60 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. వీరికి 32 సంవత్సరాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేదు. వర్షాకాలం కాలనీకి వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తోంది. కాలనీలోని పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవు. స్కూల్లో ఫ్లోరింగ్ లేదు. బెంచీలు లేవు. స్కూలుకు కరెంటు సౌకర్యం లేదు. ప్రహరీ గోడ లేదు. మధ్యాహ్నం భోజనం తయారు చేసేందుకు షెడ్ కూడా లేదు. కావున తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల నందలి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కొరుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పివి శేషయ్య శుక్రవారం ఎంపిడిఒ కె శ్రీనివాసరెడ్డికి, డిప్యూటీ తహశీల్దారు ఎం శ్రీనివాసులుకు సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న పివి శేషయ్య

నేటి నుంచి జగనన్న సురక్ష

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

జగనన్న సురక్ష పథకం కింద ఈ నెల 30 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు మండలంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్రరావు, ఈవోపీఆర్‌డి సుందర రామయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ శనివారం కోవిలంపాడు, అక్టోబర్ 3న డిజి పేట, 4న నల్లమడుగుల, 5న అరివేముల, 6న ఆర్‌కె పల్లి, 7న ఉప్పలపాడు, 9న కంభంపాడు, 10న చెన్నపునాయుని పల్లి, 11న సిఎస్ పురం 1, 12న రేగులచెలక, 13న పెద్ద గోగులపల్లి, 16న బోయమడుగుల, 17న పెద్ద రాజుపాలెం, 18 ఏ కొత్తపల్లి సచివాలయాల పరిధిలో ఈ ప్రత్యేక వైద్య చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో రోగులు ఈ వైద్య శిబిరాలలో చికిత్స పొందాలని వారు కోరారు.

భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

ప్రజాశక్తి - కొల్లూరు

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు విద్యా ఉపాధి కోసం పోరాడాలని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కోరారు. స్థానిక జివిఎస్ఆర్ అండ్ ఎవిఎస్ఆర్ జూనియర్ కళాశాల, బిఆర్‌కె మెమోరియల్ ఐటిఐ కళాశాలలో భగత్ సింగ్ 116వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి జి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అగ్రగామి నాయకుల్లో భగత్ సింగ్ ఒకరని అన్నారు. అతి చిన్న వయసులోనే దేశ రక్షణ కోసం పోరాడి బ్రిటీష్ పాలకులను గడ గడలాడించిన విప్లవ తేజం భగత్ సింగ్ అని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, దోపిడీకి వ్యతిరేక పోరాడిన వీరుడని కొనియాడారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దివ్య, భాగ్యశ్రీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఉపాధ్యాయుడు హరికృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రపంచ స్థాయిలో అందించే గ్లోబల్ టీచర్ ప్రైజ్‌కు ఎంపికైన 50 మందిలో ఉన్న ఐలవరం ఆంగ్ల ఉపాధ్యాయులు పచార హరికృష్ణను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కర్ మాట్లాడుతూ పచ్చారు హరికృష్ణ ఇప్పుడున్న 50మంది నుండి ఒకరిగా ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంతేకాక దేశంలోనే ఎంపికైన ఆరుగురిలో ఆంధ్ర నుండి హరికృష్ణ ఒకరే ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో హరికృష్ణ తన ఆంగ్ల బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కౌతరకు పిచ్చయ్య శాస్త్రి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, ఏవో శైలజ, తహశీల్దారు వెంకటేశ్వరరావు, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు ఉన్నారు.

మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

ప్రజాశక్తి - చీరాల

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేరాల ఎఆర్ఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం బి సాల్మన్ అన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణానికి ఏ విధమైన ఉపయోగాలు కలుగుతాయో అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ తమ ఇంటి పరిసరాల్లో, పొలాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారాన్ని అందిచాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం నియంత్రించ వచ్చున్నారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి శవనం చంద్రారెడ్డి పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

ప్రజాశక్తి - బాపట్ల

దేశ ఆర్థిక వ్యవస్థ గ్రామీణ వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంటుంది. ఆధునిక పద్ధతుల ద్వారా అధిక ఫలసాయాన్ని సాధించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచవచ్చుని, దేశంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికిన హరిత విప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్ మృతి భారతదేశ వ్యవసాయ రంగానికి తీరని లోటుని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు అన్నారు. స్వామినాథన్ మృతి పట్ల తీవ్ర సంతాప వ్యక్తం చేశారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. అధిక దిగుబడులను ఇచ్చే గోధుమ, వరి వంగడాలను సృష్టించడం ద్వారా తాను నమ్మిన సిద్ధాంతాన్ని నిరూపించి చూపిన డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అమరుడన్నారు. భారత దేశంలో హరిత విప్లవానికి నాంది పలికి, భారతీయ వ్యవసాయ ముఖ చిత్రాన్ని మార్చారన్నారు. దేశంలో 1970వ దశకంలో సంభవించిన ఆహార సంక్షోభానికి చలించి, ప్రజలు పస్తులుండే పరిస్థితి రాకూడదని పరితపించిన వ్యక్తి అని అన్నారు. ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ఆయనను "ఫాదర్ ఆఫ్ ఎకనామిక్ ఎకాలజి" గా గుర్తించిందన్నారు. 1925లో తమిళనాడులోని తంజావూరులో జన్మించిన స్వామినాథన్ జెనిటిక్స్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో ఉన్నత విద్యనభ్యసించారని గుర్తు చేశారు. ఆయన కృషికి ఫలితంగా 1987లో నోబెల్ బహుమతితో సమానమైన వరల్డ్ ఫుడ్ బహుమతి, 1971లో రామన్ మెగాసేసే అవార్డు, 1999లో ఇందిరా గాంధీ శాంతి బహుమతి, నార్మన్ బోర్లాగ్ అవార్డులతో ప్రపంచం ఆయనను సత్కరించిందన్నారు. ఎవర్ గ్రీన్ రివల్యూషన్ భావనతో ఆఖరి క్షణం వరకు భారత వ్యవసాయ రంగానికే తన జీవితాన్ని అంకితం చేసిన స్వామినాథన్‌ను భారత ప్రభుత్వం 1967లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్, 1989లో పద్మవిభూషణ్ పురస్కారాలతో సత్కరించిందని అన్నారు. 2007లో రాజ్యసభ సభ్యత్వాన్నిచ్చి గౌరవించిందన్నారు. 1988లో గ్రామీణ ప్రాంత పేద మహిళల ఉద్యోగితకు, వారి ఆర్థికాభివృద్ధి కోసం స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించారని అన్నారు. ఫౌండేషన్ ద్వారా మహిళల ఉన్నతికి పాటుపడిన ఆయన 84 డాక్టరేట్లు పొందిన అరుదైన శాస్త్రవేత్తగా ప్రపంచ ప్రఖ్యాతి వహించారన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలతో కూడా ఆయనకు అనుబంధముందని అన్నారు. 2006లో కళాశాల డైమండ్ జూబిలీ ఉత్సవాలకు అతిథిగా పాల్గొని బివి నాథ్ ఆడిటోరియం శంకుస్థాపన చేశారన్నారు.

వ్యవసాయ కళాశాల డైమండ్ జుబ్లీలో స్వామినాథన్(ఫైల్‌ఫోటో)

భట్టిప్రోలు : వ్యవసాయ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి ఎఎంసి చైర్మన్ ఉప్పు శిరీష, కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆధునిక పొంగడాలను అందించి వ్యవసాయ విప్లవానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ కౌతరపు శ్రీనివాసరావు, సర్పంచ్ ధారా రవికిరణ్మయి, రావు వాసు, షేక్ సలీం, నబి, పసుపులేటి శివరాం ప్రసాద్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మోపిదేవి పరామర్శ

ప్రజాశక్తి - రేపల్లె

ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా మృతి చెందిన పడమటి విజయ్, కొండేటి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు శుక్రవారం పరామర్శించారు. ధైర్యంగా ముందుకు సాగాలని కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును, కుటుంభ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మరణించిన ఇద్దరు యువకుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. 25వ వార్డులో ఇటీవల మరణించిన పసుపులేటి దుర్గా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని సింగుపాలెం సర్పంచ్ యార్లగడ్డ రమాదేవి భర్త శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పించారు. శ్రీనివాసరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మోపిదేవి వెంకటరమణ

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో జట్ల ఎంపిక శుక్రవారం పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలలో అండర్- 17, అండర్ -14 , అండర్- 19 విభాగాలలో జిల్లా నలుమూలల నుంచి సుమారు 400మందికిపైగా విద్యార్థులు సెలక్షన్స్ కు హాజరయ్యారు. అండర్- 17 క్రీడాకారులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె వనజ, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి, జిల్లా కార్యదర్శి బి కాశీవిశ్వనాథరెడ్డి, ట్రెజరర్ హనుమంతరావు, పిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముందు జరిగిన సమావేశంలో మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు మాట్లాడారు. మూడు దశాబ్దాలపైగా ఖో ఖో క్రీడలకు ఆదిత్యం ఇస్తూ వస్తుందని అన్నారు. ఎంతోమంది జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఆడి సామర్థ్యాలను సాటుకున్నారని అన్నారు. ఎంపికకు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతిని పంగులూరు గ్రామ పెద్దలు, ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీ కల్పిస్తుందని మేకల సీతారామిరెడ్డి తెలిపారు. అండర్ -19 విభాగంలో బాలుర ఖోఖో జట్టు ఎంపికను జూనియర్ కళాశాల స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదినారాయణ, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి ఎంపిక చేశారు. అండర్ -18 విభాగంలో బాలుర జట్టును ప్రకాశం జిల్లా ఖోఖో కార్యదర్శి బి కాశీవిశ్వనాథరెడ్డి, ట్రెజరర్ హనుమంతరావు, శ్రీనివాసరెడ్డి ఎంపిక చేశారు. ఎంపిక చేసిన అండర్ 18 జట్టు చిత్తూరులో అక్టోబర్ 20నుండి 22వరకు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని సీతారామరెడ్డి తెలిపారు.

ఉమ్మడి ప్రకాశం ఖోఖో జట్టుకు ఎంపికైన విద్యార్థినులు

అంగనవాడీ సెంటర్లకు వాటర్ క్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

అంగన్వాడి కార్యకర్తలు పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనిచ్చి చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈవోఆర్డి సజ్జ శ్రీలక్ష్మి అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పందిల్లపల్లి, దేశాయిపేట సెక్టార్లలో ఉన్న 47 సెంటర్లకు వాటర్ క్యాన్లను బహుకరించారు. బేసిక్ ఎడ్యుకేషన్ని ప్రోగ్రాంలో భాగంగా ఈ క్యాన్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటకు చెందిన అంగనవాడి కార్యకర్తలు పౌష్టికాహార పదార్థాలను తయారు చేసుకొని ప్రదర్శించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఎవి సురేష్, కోశాధికారి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జా పుష్పవల్లి, సజ్జ లీలావతి, రోటరీ సభ్యులు ప్రతి వెంకట సుబ్బారావు, నున్న నాగేంద్రరావు, కొత్త వాసు, ఎస్ శివరామకృష్ణ, బండారు రాజేష్, బాబురావు పాల్గొన్నారు

వాటర్ క్యాన్లు బహుకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

యుటిఎఫ్ 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 1న విజయవాడలో జరిగే స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై సురేష్, ఎం శ్రీనివాసరావు కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం సంఘ సమావేశం నిర్వహించారు. స్వర్ణోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. గత 50 ఏళ్లుగా యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు జరిపి అండగా నిలిచిందన్నారు. నిరంతరం ఎనలేని పోరాటాలు చేసే యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభను విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో జరుపుకుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న గాదె వెంకటేశ్వరరావు

వారాహి యాత్ర

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అక్టోబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే 4వ విడుత వారాహి యాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గౌతమ్ గ్రాండ్ హెూటల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొనే ఈ యాత్రలో జనసేన వర్గాలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నుండి విజయ యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. సమావేశంలో జనసేన నాయకులు గుంటుపల్లి తులసి కుమారి పాల్గొన్నారు.

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ప్రతిఘటించాలి

ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు అంగలకుర్తి మాధవి, విశ్రాంత

ప్రజాశక్తి-కొండపి

మహిళ వ్యతిరేకి, మతోన్మాద బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ప్రతిఘటించాలని మహిళలను, దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో అక్టోబర్ 5న జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు అంగలకుర్తి మాధవి, విశ్రాంత పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) కొండపి మండల కమిటి ఆధ్వర్యంలో పెరిదేపి పంట పొలంలో ఛలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవి, విశ్రాంతలు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిన స్వాతంత్ర ఫలాలు ప్రజలకు దక్కలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని, పేదలకు అందించే నిత్యావసర వస్తువులు బియ్యానికి

చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐద్వా మహిళా నాయకులు

పరిమితం చేశారని, బిజెపి అధికారంలోకి వచ్చాక ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ధనికులు, పేదలు మధ్య అంతరాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఒక వైపు మహిళలు చంద్రయానం త్రీలో 55 మంది మహిళ శాస్త్రవేత్తలు ఘనమైన పాత్ర పోషించారని, మరో వైపు మతోన్మాదులు మహిళపై దాడులు చేస్తూ, మహిళ అభివృద్ధిని, అడ్డుకుంటున్నారని అన్నారు. మహిళలపై హింస అత్యాచారాలు పెరిగాయని, మహిళలకు విద్య, ఉపాధి, భద్రతా సమస్యలను అధిగమించడానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని అన్నారు. జనాభాలో సగం అయిన మహిళలకు అసమాన స్థితిని అధిగమించేందుకు అభివృద్ధి సాధనకు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని, గ్యాస్ బండ రూ.500లకు ఇవ్వాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి హింసను అరికట్టాలని అన్నారు. అక్టోబర్ 5వ తేదిన ఢిల్లీలో జరిగే మోడీ హటావో నారి బచావో భారత్ బచావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎం.నిర్మల, ఏ.పరిమళ, ఎల్.నిర్మల, ఎం.నల్లమ్మ, ఎల్.కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కురిచేడు

మండలంలోని పడమర గంగవరంలో నూతన సచివాలయాన్ని దర్శి శాసన సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ సంబంధించిన కార్యలయాల పనుల నిమిత్తం గతంలో మండల కేంద్రం చుట్టూ తిరగే వారని కానీ ఇప్పుడు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఏ గ్రామానికి సంబంధించిన పనులు ఆ గ్రామంలోనే జరిగేటట్లు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత జగన్‌దే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ కాసు భాస్కర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షురాలు అన్నెం అరుణ, మాజీ జెడ్.పి.టి.సి. వరికూటి వెంకటేశ్వర్లు వైకాపా నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ వై. సుబ్బయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ కండె గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకు హిందీ సమ్మాన్ పురస్కారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

హిందీ దివస్‌ను పురస్కరించుకుని యర్రగొండపాలెం మండలానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయులు గుమ్మా రాజయ్య గారికి రాజస్థాన్‌కు చెందిన సంగం అకాడమీ రాష్ట్రీయ హిందీ సమ్మాన్ పురస్కారాన్ని అందచేశారు. సంగం అకాడమీ ఫౌండర్ ఓం ప్రకాష్ లవ వంశీ అందచేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత హిందీ

గుమ్మా రాజయ్య

అధ్యాపకులు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే ప్రాథమిక, మాధ్యమిక రాష్ట్ర భాష విశారద ప్రవీణ మొదలైన హిందీ పరీక్షలకు ప్రతి సంవత్సరం విద్యార్ధులను ప్రోత్సాహించి పరీక్షలు రాయించి తద్వారా హిందీ భాష అభివృద్ధికి కృషి చేసినందుకు, హిందీ అధ్యాపకులుగా తాను చేస్తున్న సేవలను సంగం అకాడమీ వారు గుర్తించి ఈ పురస్కారాన్ని అందచేసినట్లు రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంగం అకాడమీకి కతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు గ్రామానికి చెందిన మీనిగ వెంకటేశ్వర్లు ఈ నెల 18వ తేదీన చినారికట్ల వద్ద ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో గాయపడి మంగళగిరిలో చికిత్సపొందుతూ ఈ నెల 27న మరణించిన సంగతి పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న టిడిపి మండల పార్టీ నాయకులు తమ వంతుగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.25500ల నగదును శుక్రవారం ఆయన భార్య రమాదేవికి వారి ఇంటి వద్ద అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్, పట్టణ అధ్యక్షులు గంధం గురునాథం, మాజీ ఎఎంసి చైర్మన్ మొఘల్ మస్తాన్ వలి, కమతం నాగిరెడ్డి, బొనిగల అంకయ్య, చిప్పగిరి చిన్న జోగయ్య, అంకె నరసయ్య, కురంగి బద్రి, షేక్ సుభాని, దాదాసాహెబ్, పండు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న టిడిపి నాయకులు

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో... ప్రజల ముంగిటకు వైద్య సేవలు

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ పని చేసినా ప్రజల బాగు కోసమేనని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష పథకం' ద్వారా ప్రజల ముంగిటకు వైద్య సేవలు రానున్నాయని తెలిపారు. ఇంటి వద్దకే వైద్యం అనేది ఓ గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మరో 16 మెడికల్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన మార్కాపురంలో నూతన మెడికల్ కళాశాల మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ కళాశాల నిర్మాణం జరుగుతోందన్నారు. గ్రామాల్లో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

నేటి నుంచి ప్రభుత్వం నిర్వహించబోయే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వినియోగించుకుని ప్రజలు వైద్య సేవలు పొందాలని కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో గ్రామంలోని ఏఎన్ఎంలు, వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటారన్నారు. వైద్య సేవలను అందించేందుకు సహాయపడతారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు చాతరాజుపల్లి శ్రీనివాసులు, కొలగట్ల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల రాజకీయ అనుభవంతో.. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించా: ఎంపిపి

ప్రజాశక్తి- కొత్తపట్నం

30 ఏళ్ల రాజకీయ అనుభవంతో తాను మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించినట్లు ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి అన్నారు. ఎంపిపిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. సభకు ఎంపిపి పి. సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తాను 1980లో రాజకీయ ఆరంగేట్రం చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఎమ్మెల్యేలు ,ఎంపీలు, మంత్రులు సహకారంతో మండలాన్ని అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. హైకోర్టులో ఉన్న దేవరంపాడు, భీమవరం రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. రూ.5 కోట్లతో సంకువాని గుంట నుంచి అల్లూరు మధ్య రెండు బ్రిడ్జిలు, రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,04,50,000 లక్షలతో 52 పనులు చేశామన్నారు. త్వరలోనే మండల కార్యాలయం నుంచి పల్లెపాలెం బీచ్ వరకు డబల్ రోడ్డు

ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. రూ.400 కోట్లతో కె.పల్లెపాలెం బీచ్ లో హార్బర్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామని తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు ఎంపిపి అంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ నారాయణ రెడ్డి, ఎఇ నాంచారురెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బి.హరిబాబు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-సింగరాయకొండ

ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రముఖ వైద్యులు జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు అన్నారు. శుక్రవారం ప్రపంచ హార్ట్ డే కార్యక్రమం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూలగుంటపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ బి.హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం గుండెపోటు గురించి ఆయన వివరించారు. బిపి.షుగర్ ఎప్పుడు కంట్రోల్‌లో ఉంచుకునే విధంగా చూడాలన్నారు. పొగ త్రాగడం పూర్తిగా నిషేధించాలన్నారు. అధిక బరువు వల్ల చాలా నష్టం వాటిలే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు కోటపాటి నారాయణ, ఎం.నరసింహారావు, జె.కేశవరాజు, టి.రామ్మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరేరామ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అక్టోబర్ 3 నుంచి ప్రారంభమవుతాయని యంపిడివో యం.వి రమణమూర్తి తెలిపారు. శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సచివాలయముల పరిధిలో గల ప్రజలకు ఆరోగ్య శ్రీ మీద అవగాహన, అనారోగ్య బాధితులను గుర్తించడం వారిని గ్రామ సచివాలయము యందు జరుగు మెడికల్ క్యాంపులకు తీసుకొని వచ్చి, వైద్య పరీక్షలు అనంతరం మెరుగైన చికిత్స కొరకు ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమము నిర్వహణకు రెండు టీమ్‌గా ఏర్పడడం జరుగుతుందన్నారు. టీం1కు తహశీల్దారు పి.సింగరావు, ఈవోఆర్డి వై.వేణు, వి.వాణి ఉంటారన్నారు. టీం2కు యంపిడివో రమణమూర్తి, డిటి జె.సుజాత, యంఈవో రామారావు ఉంటారన్నారు.వీరి ఆధ్వర్యంలో అక్టోబర్ 3 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

నర్సరీల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మిరపనారు ఉత్పత్తి చేసే మెసేజ్ నర్సరీలు తప్పక నాణ్యత ప్రమాణాలు పాటించాలని మార్కాపురం ఉద్యానవనశాఖ అధికారి రమేష్ దాసు పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణ, మండల పరిధిలోని పలు మిరపనారు పెంచే నర్సరీల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్‌దాసు మాట్లాడుతూ నర్సరీ చట్టాల గురించి ప్రతి నర్సరీ యాజమాని తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు నాణ్యమైన మిరపనారు అందించాలని లక్ష్యంతో నర్సరీ యాజమాన్యులందరినీ సమావేశపరిచి నర్సరీ చట్టాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి నుంచి క్రమం తప్పకుండా నర్సరీలను సందర్శించి నాణ్యమైన ప్రమాణాల, సాంకేతిక పరిజ్ఞానం గురించి యాజమానులకు రైతులకు వివరిస్తామన్నారు. అనంతరం మిరప రకాలు నాణ్యతలో భాగంగా నర్సరీల వద్ద నుంచి సేకరించిన విత్తనాలకు సంబంధించి కంపెనీ పేర్లను, రసీదులను విధిగా రికార్డులలో పొందుపరచాలని రైతులకు ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నర్సీరల పట్ల విడుదల చేసిన నియమ నిబంధనలు నర్సరీలన్నీ పాటించాలని లేకపోతే వారిపై ప్రభుత్వానికి సిఫారస్సు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.

దళితులు సాగర్ నీరు తాగకూడదా.?

- అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- రసాభాసగా మండల సమావేశం

సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-టంగుటూరు

దళితులు సాగర్ నీరు త్రాగకూడదా.. సాగర్ నీరు ప్రతిరోజు అందరికీ అందిస్తున్నప్పటికీ దళిత కాలనీలకు మాత్రమే సాగర్ నీరు సరఫరా కాకపోవడంలో ఆంతర్యం ఏమిటని టంగుటూరు ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు అధికారులను నిలదీశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. సాగర్ నీరు కేవలం దళిత కాలనీలోకి మాత్రమే సరఫరా కావడం లేదని, టంగుటూరు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్, అరుంధతి నగర్‌లకు సాగర్ నీరు ఎప్పటినుంచి సరఫరా చేస్తారో సమాధానం చెప్పాల్సిందేనని దాసు పట్టుబట్టారు. గ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, ప్రజలు రోగాల బారిన పడితే గ్రామాల్లోకి 104 ప్రభుత్వ వాహనం కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మండలంలోని పొందూరు గ్రామం ఎంపిపి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడికి ఒకరే విద్యార్థి ఉన్నాడని, ఎప్పుడు చూసినా వారిద్దరూ పాఠశాలలో నిద్రపోతూనే ఉంటారని ఆ ఉపాధ్యాయుడికి 1.20 లక్షలు జీతం ఇస్తూ ప్రభుత్వ ధనం వధా చేయడమే తప్ప ప్రయోజనం ఏముంటుందని పొందూరు ఎంపిటిసి పమిడి నాగేశ్వరరావు ఎంఈఓ తన్నీరు బాలాజీని ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని, తనను స్టేజి మీదకు కూడా పిలవకుండా గోడ కుర్చీ వేసినట్లుగా కింద కూర్చోబెట్టడం తనను పిలిచి అవమానించినట్లేనని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ రత్నజ్యోతి స్పందిస్తూ సర్వసభ్య సమావేశంలో స్టేజీపై ఎంపీపీకి మాత్రమే ప్రోటోకాల్ ఉంటుందని, ఇతరులెవరికీ స్థానం లేదని ఎంపిడిఓ వివరణ ఇచ్చారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలలో కేవలం 3 మాత్రమే సర్పంచ్‌లు సమావేశానికి హాజరు కావడం గమనార్హం. ఎన్ని సమావేశాలలో తమ సమస్యను చెబుతున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని, సమావేశాలకు హాజరై ప్రయోజనం ఏమిటని పలువురు సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి రత్నజ్యోతి, వైస్ ఎంపీపీ దగ్గుమాటి సుమన్ రెడ్డి, ఈఓపిఆర్డి నర్రా జగదీష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏ.సుబ్బారావు, ఏఓ జి.స్వర్ణలత, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ ఎం.సుభాషిణి, సూరారెడ్డిపాలెం పశువైద్యాధికారి డాక్టర్ జి.విజయమాధవి, ఉద్యానవన శాఖ అధికారి ఎన్.తేజ, ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ, హౌసింగ్ ఏఈ అవినాష్, పలువురు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దారవీడు ఎస్ఐగా రాజ్‌కుమార్

ప్రజాశక్తి-పెద్దారవీడు

ఎస్ఐ రాజ్‌కుమార్

పెద్దారవీడు ఎస్ఐగా రాజ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకు ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేశారు. ఇక్కడ పని చేస్తున్న పులి రాజేష్ కంభంకు బదిలీపై వెళ్ళగా రాజ్‌కుమార్ పెద్దారవీడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

పాదర్తి గ్రామంలో రుణమేళా

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలం రంగాయపాలెం, పాదర్తి గ్రామ పంచాయతీ పరిధిలో రుణమేళాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యు.ఆశ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందటానికి పిడిసిసి బ్యాంకు గేదెలు కొనుగోలు కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయబడుతుందని, వీటిని సకాలంలో ఏడు శాతం వడ్డీతో చెల్లించాలని వారికి తెలియజేశారు. రుణం ద్వారా కొనుగోలు చేసిన పాడి రైతులు జగనన్న పాల విలువ అమూల్ పాల కేంద్రంలో పాలు పోయాలని తద్వారా రైతులకు ఎక్కువ లాభాలు పొందవచ్చని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రజియా సుల్తాన్ బేగం, పీడీసీసీ బ్యాంకు స్టాఫ్, రంగాయపాలెం సర్పంచ్ గాలి స్వరూప, పాదర్తి సర్పంచ్ కట్టా సౌందర్య, ఎంపీటీసీ గుడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పిటిసి భాగ్యలక్ష్మికి సంతాపం తెలియజేస్తున్న దృశ్యం

మండలాభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి మద్దిపాడు

మండల అభివద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపిపి వాకారుణ కోటిరెడ్డి కోరారు. మండల కేంద్రమైన మద్దిపాడులో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురు వివిధ సమస్యలపై ప్రస్తావించారు. సమావేశానికి ముందుగా ఇటీవల మరణించిన జడ్పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మికి సంతాపం తెలియజేశారు. సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'

శింగరాయకొండ: భవిష్యత్తుకు గ్యారెంటీ-బాబు షూరిటీ అనే కార్యక్రమం శుక్రవారం కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమరాజుపల్లి గ్రామపంచాయతీ ఆవులవారిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, వేల్పుల వెంకటరావు, సోమరాజుపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులు శీలం సుబ్రహ్మణ్యం బూత్ కన్వీనర్ బొడ్డు బాలకోటయ్య, నర్రా రాంబాబు, మాజీ 6వ వార్డు నెంబర్ ఓగిబాయిన కోటేశ్వరరావు, ఐటిడిపి మెంబర్ పొనుగోటి శ్రీహరి, శ్రీను, చక్రవర్తి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెరిదేపి గ్రామంలో 509 భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాల్సి ఉండగా అందులో శుక్రవారం నాడు 211 పత్రాలను రైతులకు పంపిణీ చేసినట్లు తహశీల్దారు పి.సింగరావు తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న భూ సర్వేలో రైతులు తప్పకుండాలని, పొలాల కొలతలు దగ్గర ఉండి చూసుకోవాలని తెలిపారు. పాస్ బుక్‌లో ఉన్న సర్వే నెంబర్ల ప్రకారం ఇప్పుడు ఇచ్చినటువంటి భూ హక్కు పత్రాలలో ఉండే భూమి కొలతలు సక్రమంగా ఉన్నాయా లేదా చూసుకోవాలి రైతులను తెలిపారు. ఎవరైన అభ్యంతరాలు ఉండే విఆర్‌వోకి తెలియచేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- పెద్ద దోర్నాల

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కె సతీష్ నాయక్, ఎ.హర్షవర్ధన్‌రెడ్డి, ఎం.శ్రావణి, ఆర్.గోపినాయక్, యు.మౌర్య సిద్ధార్థ్, బి.శ్రావణి, కె.కౌసల్య, డి.శిరీష, డి.స్వాతిలు శింగరాయకొండలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో జిల్లా స్థాయిలో జరిగిన (అథ్లెటిక్స్) వివిధ క్రీడాంశాల్లో ఒకే పాఠశాల నుంచి 9 విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో తమ ప్రతిభను కనపరిచి "స్వర్ణ , రజిత, కాంస్య" పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి.నారాయణరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ వి.నాగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఒకే పాఠశాల నుంచి ఎంపికైన విద్యార్థులకు, శిక్షణ ఇచ్చి, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామానాయక్, యోగా మాస్టర్స్ ఏ.మహేశ్వర్‌రెడ్డి, పి.ప్రేమ్‌చంద్, ఆయూబ్‌లను పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు వి.నాగమూర్తి, విజయమాణిక్యం, అనసూయదేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, ఉపాధ్యాయ బందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

రూ.20వేలు నగదు ప్రోత్సాహకం అందజేత

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం ఉప సర్పంచ్ డి.రసూల్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయుడు నాగమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తర్లుపాడు విద్యార్థి

ప్రజాశక్తి-తర్లుపాడు

అంజనాయక్‌ను అభినందిస్తున్న దృశ్యం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.అంజనాయక్ 600 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సింగరాయకొండలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. వాటిలో భాగంగా 600 మీటర్ల పరుగు పందెంలో తమ పాఠశాల చెందిన అంజనాయక్ ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్.చెంచయ్యనాయుడుకు అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ రైతు భరోసా నమోదు తప్పని సరి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలో కొత్తగా పట్టాదారు పాసుబుక్ పొందిన రైతులు, కౌలు రైతులు వైస్సార్ రైతు భరోసా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వై విజయభాస్కర్‌రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు పట్టాదారు పాసుబుక్, కౌలుకార్డు, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఏఒ తెలియజేశారు.

'వైసిపికి' చమరగీతం పాడాలి : టిడిపి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



వైపాలెం నిరాహారదీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులు

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై వైసీపీ నాయకుల కుట్రతో పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెంలో టిడిపి చేపట్టిన రిలే దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబుకు ప్రజాదరణ పెరుగుతుండటంతో ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, చేకూరి ఆంజనేయులు, కోట డేవిడ్, షేక్ జిలాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, ఎంఐ ప్రసాద్, కోట్ల గోవిందు, షేక్ ఇస్మాయిల్, చేదూరి కిశోర్, అనుమాలశెట్టి సుబ్బారావు, లక్ష్మయ్యతో టిడిపి నాయకులు పాల్గొన్నారు. **కొండపి**: ఆంధ్రరాష్ట్ర పాలనలో నిరంకుశ పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు రావిపాటి సీతమ్మ, నియోజకవర్గ పరిశీలకులు స్వాములు, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డపాటి ప్రసన్నలక్ష్మి విమర్శించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన కొండపి తేదేపా కార్యాలయం వద్ద రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి మహిళల మండల పార్టీ అధ్యక్షులు బి.యలమందనాయుడు ఆద్వర్యంలో శుక్రవారం రిలే నిరాహారదీక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అదికార పార్టీ ప్రధాన కార్యదర్శి వసంతరావు, మాజీ యంపిపి దేపూరి రత్తమ్మ, చెరుకూరి రత్తమ్మ, కొత్త మంగమ్మ, బూదాటి అలేఖ్య, ఎన్నమద్ని అరుణ, దుగ్గిరాల సుజాత, మార్టురు శ్రీదేవి, మార్టూరి శ్యామల, మార్టురు వెంకాయమ్మ, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఖాలేసా, చింతల వెంకటరావు, బొద్దులూరి మోహన్‌రావు, పోకూరి సూదాకర్, బొద్దులూరి విద్యాసాగర్, నేతి రవికుమార్, నియోజకవర్గంలోని మహిళలు బాబుగారి కోసం మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. **మార్కాపురం :** వైసిపి ప్రభుత్వ పాలనలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, మార్కాపురం నియోజవర్గ టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి ఆరోపించారు. మాజీ సిఎం నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 'నేను సైతం బాబు కోసం' అంటూ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట టిడిపికి చెందిన కమ్మ సామాజివర్గం ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ప్లేట్లు, గ్లాసులు పట్టుకుని భవిష్యత్తులో వైసిపి పాలనతో అడుక్కు తినడమే మిగులుతుందని ఎద్దేవ చేశారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని టిడిపికి చెందిన కమ్మ సోదరులు పాల్గొన్నారు.

వినూత్నంగా టిడిపి నేతల రిలే నిరాహార దీక్షలు

రేపల్లె దీక్షల్లో వాయిధ్య కళాకారుల మద్దతు

బాపట్లలో దీక్షలో పాల్గొన్న టిడిపి నేతలు

కారంచేడులో దీక్షలు చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రావి సుందరామిరెడ్డి మాట్లాడుతూ జగన్ జైల్లో ఉన్నాడు కాబట్టి టిడిపి నేతలు కూడా జైల్లో ఉండాలన్న కక్షతో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు.

రేపల్లె : చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని టీడీపీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు 16వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణులు సన్నాయి, రజకుల ఇస్త్రీ పెట్టెలు, కుమ్మరులు, కుమ్మరి చక్రం తీసుకువచ్చి వినూత్న రీతిలో చంద్రబాబుకు మద్దత్తు తెలిపారు. దీక్షలో ఎం నాగేంద్రబాబు, టి సాయిబాబు, ఉమామహేశ్వరరావు, చంద్రశేఖర్, లక్ష్మీ నాంచారమ్మ, లక్ష్మీపార్వతి, నాగేంద్రం, టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్, వై ధర్మతేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగమల్లేశ్వరరావు, టి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో రామాటాకీస్ స్థలంలో శుక్రవారం 17వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగాయి. చంద్రబాబు అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని అన్నారు. వైసీపీకి అనుబంధంగా సీఐడీ, పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు.

చీరాల : స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అవినీతి చేశారనే ఆధారం ఏమీ లేకుండా చంద్రబాబును ఒప్పుకోండని విచారణ అధికారులు కోరుతున్నారని టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. తాను అవినీతి చేశానని రుజువు చేసి అదనంగా శిక్ష వేసుకోండని చంద్రబాబు బదులివ్వడం ఆయన నిజాయితీకి నిదర్శనమని అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 17వ రోజు రిలే నిరాహారదీక్షలో వేటపాలెం మండలం చేనేత నాయకులు బొగ్గుల పార్థసారథి, పేరిశెట్ల బాలచంద్ర, జాగాబత్తుని పోతురాజు, గుత్తి లింగమూర్తి, గుత్తి వీర ప్రసాదరావు, కోనంకి శ్రీనివాసరావు, గుత్తి వెంకట శివయ్య, బండారు మల్లికార్జునరావు, గుత్తి రామమోహనరావు, నాసిక వీరభద్రయ్య, సజ్జా కోటేశ్వరరావు, పిచ్చుక మల్లికార్జునరావు, కటకం శ్రీనివాసరావు, బాలాబత్తుని బాలాజీ, బండారు మల్లికార్జునరావు, మాచర్ల శ్రీమన్నారాయణ, గుత్తి కోట సుబ్బారావు, బండారు శ్రీనివాసరావు, సజ్జా కోటి, మాచర్ల సాంబశివరావు, పేరిశెట్ల శ్రీహరి కూర్చున్నారు.

కారంచేడు : రాష్ట్రంలో తుగ్లక్ పాలన జరుగుతుందని ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్యచౌదరి ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం 21వ రోజు దీక్షలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాతూరి ఆదిలక్ష్మి, పాతూరు శివరాం, తాళ్లూరి అనిల్ కుమార్, బోయిన శీను, విలేకరు శీను, కాలేషా వలి, మస్తాన్, సాయి పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - మెదరమెట్ల

ఖరీఫ్ సీజన్లో పంట నమోదు కార్యక్రమం ఈనెల 30తో చివరి రోజని ఎంఎఓ పి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఖరీఫ్ సీజన్లో వేసే ప్రతి పంట ఈ బుకింగ్ చేసుకున్నట్లయితే ఒకవేళ పంట నష్టం జరిగితే నష్టపరిహారం ప్రభుత్వం నుండి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఏ పంట వేశారో రైతు ఆధార్ కార్డు, భూమి సర్వే నంబరుతో ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో జిల్లా సాఫ్ట్ బాల్ జట్టుకు అండర్ 14 విభాగంలో అమర్తలూరు ఉన్నత పాఠశాల విద్యార్థి తోకల మహీద్ ఎంపికయ్యారు. బాపట్ల విలియ బూత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలలో విద్యార్థి జిల్లా పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల హెచ్ఎం సి రామకోటేశ్వరరావు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లి కార్జునరావు, క్రీడా ఉపాధ్యాయులను, విద్యార్థినీ అభినందించారు. జిల్లాస్థాయిలో కూడా రాణించి మంచి ఫలితం సాధించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మహీద్‌ను పలువురు అభినందించారు.

టిటిడి రథం పర్యటన

ప్రజాశక్తి - పర్చూరు

టిటిడి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రచారంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, శివస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో మామిడిపాక హరిప్రసాదరావు, శ్రీరామ్ వెంకట సుబ్బారావు, ఊటుకూరు నిర్మలాదేవి, కొత్తూరు సుబ్బారావు, కొమ్మాలపాటి శ్రీనివాసర్రావు, కోసమా వెంకటేశ్వర్లు, అనంత వినయ్, బాపనపల్లి అవినాష్, ఊటుకూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బోధనోపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

బోధనోపకరణాలు పంపిణీ చేస్తున్న ఎంఇఒలు

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన బోధనోపకరణాలను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక సత్రంబడి ఆవరణలోని భవిత కేంద్రం నందు హెచ్ఎం ఇట్టా రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 14మంది ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు టిఎల్ఎం మెటీరియల్ అందజేశారు. ఎంఇఒలు ధర్మవరపు గంగాధరరావు, భూదాటి సుధాకర రావు విద్యార్థులకు టిఎల్ఎం కిట్లను అందించారు. దాతలు ఇచ్చిన పరికరాలను ఉపయోగించి ఉపాధ్యాయులు పిల్లల సామర్థ్యాలను పెంచిన తీరును ప్రతి పిల్లవాడిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రంలోని విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. భవిత కేంద్రం ఈ పిల్లలకు ఒక వరం అని అన్నారు. దాతల సహకారం మరువలేనిదని ప్రశంసించారు. ప్రత్యేక కౌంటింగ్ పరికరాలు, సెల్ ఫోన్, చేతి వాచ్, క్యాలిక్ లెటర్, వంటివి ఒక్కొక్క విద్యార్థికి రూ.13వేల విలువచేసే పరికరాలతో కూడిన కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఒకచోట కుదురుగా ఉండలేరు, ఏ విషయంపైన దృష్టి సారించలేరు, కార్యక్రమంలో సుధాకరరావు ఐఈఆర్టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, ఉపాధ్యాయులు జె బాబురావు, ధనలక్ష్మి, వేదవతి, స్వర్ణలత, కవిత, జయకుమారి పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాలకు అధికారిని నియమించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత కొన్ని నెలలుగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గం గాని, ప్రత్యేక అధికారులు కానీ లేకపోవడంతో చేనేత కార్మికులు వేతనాలు పొందలేకపోతున్నారని చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీలు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘాల నామినేటెడ్ కమిటీ కూడా కాల పరిమితి ముగిసిపోయి 3నెలల గడిచిందని తెలిపారు. నూతన కమిటీ నియమించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారినీ నియమించలేదని తెలిపారు. సహకార సంఘాల పరిధిలో నేత నేసే కార్మికులు వేతనాలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు. లేదా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు వేతన ఇబ్బందులు తొలగించాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే అక్టోబర్ 5నుండి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, రామకోటేశ్వరరావు మోహనరావు ఉన్నారు.

అమర్‌నాథ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - బాపట్ల

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

చెరుకుపల్లి మండలంలో హత్యకు గురైన అమర్నాథ్ కుటుంబానికి రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య శుక్రవారం కోరారు. రాష్ట్రంలో సంచలనం సష్టించిన ఉప్పాల అమర్నాథ్ హత్య కేసులో ప్రధాన నిందితుడు తమ కుటుంబాన్ని అంతమొందిస్తానని బెదిరిస్తున్నట్లు మృతుడి తల్లి మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసే పరిస్థితి ఏర్పడిందంటే ఆ కుటుంభం మానసికంగా ఎంత భయభ్రాంతులకు గురవుతోందో అర్థమవుతుందని అన్నారు. ప్రధాన నిందితుడు పాము వెంకటేశ్వరరెడ్డి ఇటీవల బెయిలుపై విడుదలై ఆ కుటుంబాన్ని బెదిరించడాన్ని ఆయన ఖండించారు. అధికార పార్టీ అండతో బాధితులను బెదిరిస్తున్న నేరస్తునిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

ఎన్‌సిసి విద్యార్థుల స్వచ్ఛ భారత్ ర్యాలీ

ప్రజాశక్తి, - ఇంకొల్లు రూరల్

స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ హై కి ప్రోగ్రాంలో 23వ ఆంధ్ర బెటాలియన్ చీరాల ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ ఆదేశాల మేరకు పాఠశాల ఎన్సిసి అధికారి ఎ శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ర్యాలి నిర్వహించారు. పాఠశాల ఆవరణ, ఎంఆర్‌సి భవనం ఆవరణ పరిశుభ్రం చేశారు. దేశనేతల విగ్రహాలను నీటితో శుభ్రం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి శ్రీనివాసరావు, ఎన్‌సిసి క్యాడేట్స్, ఎంఇఒలు పివి వీరరాఘవరావు, ఎ శ్రీనివాసరావు, హరేరామరెడ్డి పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఈ నెల 30నుండి అక్టోబర్ 12వరకు ఆయా గ్రామాలలో విజయవంతం చేయాలని తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరిగే షెడ్యూల్డ్ విడుదల చేశారు. ప్రభుత్వం ఏడు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సచివాలయాల వారీగా జరిగే కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి ఉదయభాస్కరి, కో ఆప్షన్ సభ్యుల సలీం, మండల అధ్యక్షులు కె పిచ్చేశాస్త్రి, ఎంపీడీవో చంద్రశేఖర్, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సుజాత

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - యద్దనపూడి

పౌష్టికాహార మాసొత్సవాలలో భాగంగా గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ ఆహారంలో పోషక విలువలు కలిగిన చిరు ధాన్యలు ఎక్కువగా ఉపయెగించాలని అన్నారు. సర్పంచ్ రేణుకా బాల కోటేశ్వరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకున్నట్లయితే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం పెట్టాని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం షకీలా భాను, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆషా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, తల్లు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో రైతు సంఘం నాయకులు శుక్రవారం స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఎంఎస్. స్వామినాథన్ దేశానికి, వ్యవసాయ రంగానికి మరువలేని సేవలందించారన్నారు. దేశం కరువు పరిస్థితిలో ఉన్నపుడు వరి, గోధుమ, ఇతర పంటలకు కొత్త వంగడాలు తయారు చేసి దేశ వ్యవసాయాన్ని కాపాడారన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కరువు నియంత్రణ కోసం స్వామినాథన్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమిషన్ సిఫార్సులు అమలు చేయడంలో నాటి ప్రభుత్వం నుంచి నేటి ప్రభుత్వం వరకూ విఫలం చెందాయన్నారు. స్వామినాథన్ కమిషన్‌ను సిఫార్సులు అమలు చేయడమే ఆయనకు నిజమైన నివాళిఅని తెలిన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శ్రీనివాసరావు. క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, మండల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, నరసింహ,అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న రైతుసంఘం నాయకులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పోలీసు సిబ్బంది పిల్లలు చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి సూచన మేరకు పదవ తరగతి, ఇంటర్, ఎంటెక్, డిగ్రీ, పీజీ, ఎంబిబిఎస్‌లో మంచి మార్కులు సాధించిన 31 మంది పోలీసు సిబ్బంది పిల్లలకు రూ.5,56,000 మెరిట్ స్కాలర్ షిప్‌ను పోలీసు సంక్షేమ నిధి నుంచి మంజూరు చేసి వారికి శుక్రవారం అందజేశారు. అనంతరం ఎస్‌పి మెరిట్ స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. విద్యార్థులు వివరాలు, ప్రస్తుతం వారు చదువుతున్న కోర్స్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోలీసు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుంచి ప్రతి జిల్లాలోని పోలీస్ సిబ్బంది పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పిల్లలు 2021-22 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 31 మందికి మెరిట్ స్కాలర్ షిప్ గా మొత్తం రూ.5,56,000 మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో ఈ నగదును చెక్కుల రూపంలో అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభ పురస్కారాలు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు రెట్టింపు కృషితో చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్‌పి ఆకాంక్షించారు. విద్యార్థులు తాము ఎంచు కున్న మార్గంలో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలన్నారు. అప్పుడే వారు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పి.మహేష్, వెల్ఫేర్ ఆర్‌ఐ బి.శ్రీకాంత్ నాయక్ , బి సెక్షన్ సూపరింటెండెంట్ కె.రాధ, పోలీసు సిబ్బంది పిల్లలు, వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

నగదును వాహన అవసరాల కోసం వినియోగించాలి

కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు సబర్బన్ : వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా పొందిన నగదును వాహన అవసరాల కోసం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా లబ్ధిదారులకు ఐదో విడత డబ్బులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని విజయవాడ లోని విద్యాధర పురంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి శుక్రవారం ప్రారంభించారు. ఆ కార్యక్రమానికి అనుసంధానంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొంత వాహనం కలిగి స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు, ఎండియు ఆపరేటర్లుకు ఇన్సూరెన్స్, ఫిటినెస్ సర్టిఫికెట్స్, మరమ్మతుల కోసం వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అందిన డబ్బులను వాహనాల అవసరాల కోసం వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి సుశీల, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండలంలోని నరసాయిపాలెం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందనట్లయితే తన దృష్టికి తేవాలన్నారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ జవాబుదారీతనం, బాధ్యతా యుతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. నాలుగున్నరేండ్లలో సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా తమ ప్రభుత్వం అన్ని వర్గాల పేద ప్రజలకు చేరవేస్తుందన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు తెలిపారు. దీన్ని సహిం చలేని ప్రతిపక్షాలు ఉచితం పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తున్నారని, అప్పులు చేసి పథకాలను అమలు పరుస్తున్నారని గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. తొలుత రూ.61.80 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, తహశీల్దారు కె. రవీంద్రారెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూలో మంత్రి సురేష్

గాలివానకు కూలిన వృక్షాలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అర్ధరాత్రి గాలివాన వచ్చింది. దీంతో రహదారుల వెంబడి ఉన్న భారీ వృక్షాలు కూలిపోయాయి. ఫలితంగా వాహన రాకపోకలను తీవ్ర అంతరాయం ఏర్పండింది. కొండపిలోని టంగుటూరు రోడులో అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డు ప్రక్కన ఉన్న భారీ వృక్షం గాలివానకు రోడ్డుపైకి కూలిపోయింది. దీంతో దాదాపు గంట సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్పందించిన గ్రామస్తులు చెట్టును కొట్టి రోడ్డుపై నుంచి తొలగించారు.దీంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. అదే విధంగా పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి.

'వారాహి' యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

అక్టోబర్ 1 నుంచి ఉమ్మడి కష్ణాజిల్లాలో ప్రారంభం కానున్న నాలుగో విడత వారాహి విజయ యాత్రను జయప్రదం చేయాలని ఒంగోలు జనసేన పార్టీ నేతలు పిలుపునిచ్చారు.ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆ పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఏపీలో అవినీతి పాలన అంతమే లక్ష్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి చైతన్య యాత్ర విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. నాలుగో విడత అక్టోబర్ 1న ఉమ్మడి కష్ణా జిల్లాలో యాత్ర ప్రారంభం కానుందని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు పెదపూడి విజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు మలగా రమేష్, నాయకులు ఈదర హరిబాబు, కందుకూరి బాబు, కందుకూరి వాసు ,ఆర్కే ముత్యాల, మాల్యాద్రి ,ఎస్‌డి.ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

'నా మట్టి -నా దేశం'

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'నా మట్టి-నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి,విద్యార్థినులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిమటా సుధాకరరావు, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు చెంచు రామారావు, శ్రీనివాసరావు, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌తో మరువలేని సాన్నిహిత్యం

బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ అధ్యాపకులు డాక్టర్ ఉమ్మారెడ్డి

ప్రజాశక్తి బాపట్ల

హరిత సిరి స్వామినాథన్‌తో తన సాన్ని హిత్యం సుదీర్ఘకాలం కొనసాగినట్లు శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. బాపట్లలోని తన స్వగహంతో స్వామినాథనతో తనకున్న అనుబంధాన్ని శుక్రవారం వెల్లడించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థిగా, అధ్యా పకుడిగా పనిచేస్తున్నపుడు స్వామి నాథన్‌తో పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. స్వామినాథన్ మరణం తీరని లోటని సంతాపాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ శోధన, పరిశోధన ప్రపంచస్థాయి గుర్తింపు పొందిందని ఉమ్మారెడ్డి పేర్కొన్నారు. స్వామినాథన్‌తో తన జ్ఞాపకాలు, అను భవాలు, ఆయన అందించిన శోధన, పరిశోధన మరువలేని మర్చిపోలేని జ్ఞాపకాలుగా మిగిలే ఉన్నాయన్నారు. హరిత విప్లవంలో ఒక మహా జ్ఞాపకం చెరగి పోయిందన్నారు. అనేకసార్లు బాపట్ల వ్యవసాయ కళాశాలను స్వామినాథన్ సందర్శించారని గత అను భవాలను ఉమ్మారెడ్డి నెమరు వేసుకున్నారు. హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ మృతి యావత్ భారతావనికి, వ్యవసాయ రంగానికి తీరని లోటని ఉమ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

అధునాతన వైద్యసేవల్లో 'ఆస్టర్ రమేష్' ముందజ

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రపంచ హార్ట్‌డే సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో యూస్ యువర్ హార్ట్ అండ్ నో యువర్ హార్ట్ అంటూ బైకు, కారు ర్యాలీ నిరవహించారు. ఈ ర్యాలీని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ తాలుకా పోలీసు స్టేషన్‌మీదుగా కర్నూల్ రోడ్డు, కొత్తపట్నం బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ జిల్లాలో అత్యంత అధునాతన వైద్య సేవలు అందించడం, ప్రజల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ఆస్టర్ హాస్పిటల్ ఎప్పుడూ ముందే ఉంటుందన్నారు. సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ వి. సెంథిల్ కుమార్ మాట్లాడుతూ అవగాహన లేక పోవడంలో అత్యంత చిన్న వయస్సులోనే గుండె సమస్యల పాలవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. హరిప్రసాద్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట